



కార్యవర్గానికి ధ్రువపత్రం అందజేస్తున్న ఎన్నికల అధికారులు

చట్టసభలు దేవాలయాలు

శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



మాట్లాడుతున్న స్పీకర్ ప్రసాద్ కుమార్

వికారాబాద్, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): ప్రజాస్వామ్యంలో చట్ట సభలు ప్రజలకు దేవాలయాల వంటివని అక్కడ జరిగే చర్చలు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా జరుగుతాయని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శనివారం బెంగుళూరులో జరుగుతున్న 11వ కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ ఇండియా రీజియన్ కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. చట్ట సభలలో చర్చలు నిర్మాణాత్మకంగా జరుగాలని, అవి ప్రజలకు ఉపయోగపడడంతో పాటు, న్యాయమైన చట్టాల రూపకల్పనకు ఉపయోగపడుతాయన్నారు. తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఈ విషయంలో ముందంజలో ఉందన్నారు. ప్రజా సమస్యలపై చర్చించడానికి గౌరవ సభ్యులకు అవసరమైన సమయం ఇవ్వడంతో పాటు ప్రోత్సహిస్తున్నామన్నారు. శాసనసభ ద్వారా నూతన సభ్యులకు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు అవసరమైన ప్రాథమిక వసతుల కల్పనతో పాటుగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా, మహాలక్ష్మి వంటి ముఖ్యమైన పథకాలపై శాసనసభలో గౌరవ సభ్యులు తమ అభిప్రాయాలను తెలియజేస్తున్నారన్నారు. గత తెలంగాణ శాసనసభ సమావేశాలు అర్ధరాత్రి వరకు జరిగాయని తెలియజేయడానికి సంతోషిస్తున్నట్లు తెలిపారు. ప్రతీ శాసనసభ సంవత్సరంలో విధిగా ఎన్ని రోజుల సమావేశాలు నిర్వహించాలనేది నిర్ణయించాలని, నూతన సభ్యులకు అవగాహన తరగతులు నిర్వహించాలన్నారు. శాసనసభల్లో క్రమ శిక్షణ కోసం ప్రత్యేక నియమావళిని రూపొందించాలని సూచించారు. మంచి ఫలితాలను పరస్పరం మార్పిడి చేసుకుని ఆచరించడానికి అన్ని రాష్ట్రాల శాసనసభల మధ్య అంతర్గత సహకారం ఉండాలన్నారు. మనం చట్టాల రూపకల్పనకు భాగస్వామ్యం అవ్వడం అంటే ప్రజాస్వామ్య బలోపేతానికి కృషి చేసి రాజ్యాంగ విలువలను కాపాడుతున్నామని తెలుపడానికి గర్వపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్ ముదిరాజ్, లెజిస్లేటివ్ సెక్రటరీ నరసింహాచార్యులు పాల్గొన్నారు.

గ్రామాల్లో తాగునీటి తిప్పలు

నిలిచిన మిషన్ భగీరథ నీటి సరఫరా
పట్టించుకోని పంచాయతీ కార్యదర్శులు
ట్యాంకర్లను ఆశ్రయిస్తున్న ప్రజలు 6





ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని ఘనాపూర్‌లో కొనసాగుతున్న ఇంటి నిర్మాణం

జిల్లాలోని ఇళ్ల వివరాలు

మంజూరైనవి	3,500
కేటాయించినవి	1,554
ప్రారంభం కానివి	800
బేస్మెంట్ లెవెల్	144
స్లాబ్ పూర్తి	18

నత్తే నయం!

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో జాప్యం

పురోగతిపై ఆసక్తి చూపని లబ్ధిదారులు
వందల్లో ముగ్గుపోసినా పనులకు నోచుకోని వైనం
పనులు ప్రారంభించకుంటే ఇళ్లు రద్దే!
హెచ్చరిస్తున్నా పట్టించుకోని లబ్ధిదారులు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు మేడ్చల్- మల్కాజిగిరి జిల్లాలో నత్తనడకన సాగుతున్నాయి. ప్రారంభించిన ఇళ్ల నిర్మాణాలు పూర్తికాకపోవడం, ఇప్పటివరకు అధికారికంగా గృహ ప్రవేశాలు నిర్వహించకపోవడంపై విమర్శలు వస్తున్నాయి. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో గృహ ప్రవేశాలను అట్టహాసంగా నిర్వహిస్తున్నారు. ఇక్కడ మాత్రం ఆ ఊసే లేదు. ప్రభుత్వం ఆశించిన రీతిలో లేని పురోగతి అధికారుల తీరుకు అద్దం పడుతున్నది.

మేడ్చల్, సెప్టెంబర్ 13(ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లాకు ప్రభుత్వం 3,500 ఇళ్లను మంజూరు చేసింది. అందులో ఇప్పటి వరకు 1,554 అర్హులైన లబ్ధిదారులకు మంజూరు చేశారు. దీంతో లబ్ధిదారులు నిర్మాణ పనులు మొదలుపెట్టారు. 700 మంది ముగ్గులు పోసి పనులు ప్రారంభించారు. పనులు ప్రారంభించిన వారి పేర్లను అధికారులు ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. పనులు ఏ స్థాయిలో ఉన్నాయో పరిశీలిస్తున్నారు. 144 ఇళ్లు బేస్మెంట్ స్థాయిలో ఉండగా 18 ఇళ్ల స్లాబులు పూర్తి చేసుకున్నాయి. ఇళ్ల నిర్మాణ స్థాయిని బట్టి ప్రభుత్వం లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నది. కాగా, లబ్ధిదారులకు మంజూరు చేసిన ఇళ్లలో దాదాపు 800కు పైగా ఇళ్ల పనులు ఇంకా

మిగతా 8వ పేజీలో...



ఘట్‌కేసర్‌లో సగంలో నిలిచిన ఇంటి నిర్మాణం

విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా మాణిక్యప్రభు

వికారాబాద్, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం వికారాబాద్ యూనిట్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం ఎన్నికల అధికారులు కె.దివాకర్‌రెడ్డి, సహాయ ఎన్నికల అధికారి జొన్నల బస్వరాజు ఆధ్వర్యంలో 2025-28 సంవత్సరాలకు సంబంధించి టీఎస్‌జీఆర్‌ఈఏ వికారాబాద్ యూనిట్‌కు ఎన్నికలు జరిగాయి. అధ్యక్షుడిగా ఎం.మాణిక్య ప్రభు, కార్యదర్శిగా ఎం.బుచ్చయ్య, ఆర్థిక కార్యదర్శి కె.సతీష్‌చంద్ర, సహ అధ్యక్షుడు బందెప్పగౌడ్, ఉపాధ్యక్షులుగా ఎం.మొగులయ్య, కె.జీవన్‌కుమార్, సంయుక్త కార్యదర్శిగా జాషువా, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఎం.నాగభూషణం, పబ్లిసిటీ కార్యదర్శిగా పి.సాయన్న, జిల్లా కౌన్సిలర్లుగా జనార్దన్, ఎ.కిష్టయ్య ఎన్నికయ్యారు. కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారిగా పెంటయ్య, యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

వికారాబాద్, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): బూర్గుపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పీజీటీ ఫిజిక్స్, కెమిస్ట్రీ ఇంగ్లీష్ మీడియంలో బోధించుటకు మహిళ అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఉషాకిరణ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కెమిస్ట్రీ ఫిజిక్స్ బోధించుటకు ఎంఎస్సీ, బీఎడ్ పూర్తి చేసి ఉండాలన్నారు. ఈ నెల 16వ తేదీన ఇంటర్వ్యూ, డెమో తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని మరిన్ని వివరాలకు 630103028, 7981718918 ఫోన్ నంబర్లలో సంప్రదించాలన్నారు.

అవే బారులు.. యూరియా వెతలు

7

గిరిజనుల నుంచి పాఠాలు నేర్చుకోవాలి

రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

నల్సార్ విశ్వవిద్యాలయంలో వార్షిక కార్పొరేట్ గవర్నెన్స్ కాన్ఫరెన్స్-2025

శామీర్‌పేట, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): గిరిజన సమాజాల నుంచి కూడా కార్పొరేట్ నిపుణులు పాఠాలు నేర్చుకోవాలని, గిరిజన సమాజాలు సంస్కృతి వనరులను, వస్తువులను మాత్రమే చూడవని అవి ప్రకృతితో కలిసి సామరస్యంగా జీవిస్తాయని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ అన్నారు. శామీర్‌పేటలోని నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయంలో గౌరవ అతిథి(టెక్నికల్), నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ సభ్యుడు సీఎస్‌బీ నరసింహన్ ఆధ్వర్యంలో నల్సర్, ఇనిస్టిట్యూట్ ఆఫ్ సెక్రటరీస్ ఆఫ్ ఇండియా (ఐసీఎస్ఐ) వారు సంయుక్తంగా నిర్వహించిన రెండు రోజుల వార్షిక కార్పొరేట్ గవర్నెన్స్ కాన్ఫరెన్స్-2025 ముగింపు సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ కార్పొరేట్ భవిష్యత్తును రూపొందించడంలో కీలకమైన స్తంభాలుగా నీతి, బాధ్యత, స్థిరత్వం అని చెప్పారు. 2016 ఇన్సాల్వేన్సీ అండ్ బ్యాంక్రప్సీ కోడ్ దేశంలోని మైలురాయి సంస్కరణలలో ఒకటిగా నిలిచిందన్నారు. ఎవరూ భూమి యజమానులు కాదని మనం గుర్తించాలని, దాన్ని పంచుకోవడానికి, నిలబెట్టడానికి ఇక్కడ ఉన్నామని ఆయన తెలిపారు. కార్పొరేట్ భవిష్యత్తును రూపొందించడంలో విద్యార్థుల పాత్రను గవర్నర్ మరింత హైలెట్ చేశారు. విద్యార్థులు భారతదేశ కార్పొరేట్ రంగానికి భవిష్యత్తు నాయకులు అని అభివర్ణించారు. స్థిరత్వం లేకుండా అభివృద్ధి లేదన్నారు. నల్సర్ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ శ్రీకృష్ణదేవరావ్ స్వాగత ప్రసంగం చేస్తూ ఐబీఎల్ మాస్టర్స్ ప్రొగ్రామ్-2023 ను పరిచయం, విద్యలో నాణ్యత ప్రాముఖ్యత గురించి వివరించారు. కార్యక్రమంలో నల్సర్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వాసంతి మాట్లాడుతూ విద్యార్థి వలంటీర్లు, నిర్వహణ కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

26,965 కేసులు పరిష్కారం

జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాస్‌రెడ్డి

వికారాబాద్, సెప్టెంబర్ 13 (ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా మొత్తం 26,965 కేసులు పరిష్కరమయ్యాయని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సున్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఇందులో భూ తగదాలు 19, క్రిమినల్, ఇతర కేసులు 26,930, బ్యాంక్ సైబర్ కేసులు 17 పరిష్కారమయ్యాని వివరించారు. శనివారం జిల్లా కోర్టు ఆవరణలో జాతీయ మెగా లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ దేశంలో ఉన్న కోట్లాది మంది జనాభాకు కోర్టులు, న్యాయమూర్తులు సంఖ్య తక్కువగా ఉండడంతో కేంద్ర ప్రభుత్వం లోక్ అదాలత్ కార్యక్రమాన్ని తీసుకొచ్చిందన్నారు. కేసులను సత్వరమే పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్ ఉపయోగపడుతుందన్నారు. రాజీపడ దగ్గ కేసులను రాజీ చేసుకునే అవకాశం ఇస్తుందన్నారు. కార్యక్రమంలో ఎస్పీ నారాయణరెడ్డి, సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు, అదనపు న్యాయమూర్తి చంద్రకిషోర్, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి శాంతిలత, అదనపు జూనియర్ సివిల్ జడ్జి వైష్ణవి, పీపీలు అవినాశ్ సింగ్, సుధాకర్‌రెడ్డి, సమీనాబేగం, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బస్వరాజ్, సీనియర్ న్యాయవాదులు, కక్షిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జడ్జి సున్నం శ్రీనివాస్‌రెడ్డి



మాట్లాడుతున్న జీవన్‌ప్రసాద్

మీసేవ ఆపరేటర్ల సంక్షేమమే టీఎంవోఏ లక్ష్యం

శామీర్‌పేట, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని మీసేవ ఆపరేటర్ల సమస్యలను పరిష్కరించి వారిని ఆర్థికంగా బలోపేతం చేయడమే తెలంగాణ మీసేవ ఆపరేటర్స్ అసోసియేషన్ (టీఎంవోఏ) లక్ష్యమని ఆ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు భక్తుల జీవన్‌ప్రసాద్ అన్నారు. శనివారం శామీర్‌పేటలోని ఓ హోటల్‌లో రాష్ట్ర మీసేవ ఆపరేటర్ల అసోసియేషన్ కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జీవన్‌ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వానికి ఎన్నో సార్లు విజ్ఞప్తులు చేసున్నా కమీషన్‌ను పెంచడం లేదన్నారు. దీంతో ఆపరేటర్ల పరిస్థితి దయనీయంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతీ కేంద్రానికి యూసీఎల్‌ను అందుబాటులోకి తీసుకరావాలన్నారు. ఇంటర్నెట్, బ్రాడ్‌బ్యాండ్, విద్యుత్ సరఫరాను ఉచితంగా కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్, శ్రీకాంత్, అశ్విన్‌గౌడ్, జగదీశ్వర్, లక్ష్మీనారాయణ, సాగర్‌బాబు, చంద్రశేఖర్, చంద్రశేఖర్‌గౌడ్, శివకుమార్ పాల్గొన్నారు.

సీఎంఆర్‌లో నూకల దందా

మిల్లర్లతో అధికారుల కుమ్మక్కు!
తూతూమంత్రంగా పరీక్షలు
చేసిన టెక్నీషియన్లు
నూకల బియ్యం సేకరణకు
అంగీకరించని ఎఫ్‌సీఐ
వెలుగులోకి మరో కొత్త దందా

తాండూరు, సెప్టెంబరు 13(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం పేదలకు సరఫరా చేసే సన్న బియ్యాన్ని సైతం వదిలిపెట్టడం లేదు అక్రమార్కులు. మిల్లర్లు ప్రభుత్వానికి సీఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) ఇచ్చే సమయంలో బియ్యానికి 30 శాతం మేర నూకలు మిక్సింగ్ చేసి సొమ్ము చేసుకుంటున్నారు. సివిల్ సప్లయి అధికారులు మిల్లర్లతో కుమ్మక్కై ఈ దందాకు తెరలేపినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే సివిల్ సప్లయి శాఖ మిల్లర్లకు సీఎంఆర్ అందించడానికి వడ్లు సరఫరా చేస్తే వాటిని బియ్యంగా తయారు చేసి ఇవ్వకుండా రూ.20 కోట్లకు పైగా విలువ చేసే ధాన్యాన్ని మిల్లర్లు మార్కెట్‌లో అధిక ధరలకు విక్రయించి సొమ్ము చేసుకున్న విషయం తెలిసిందే.

ఆందోళనలో లబ్ధిదారులు

ప్రభుత్వం ధాన్యం కొనుగోలు సెంటర్లు ఏర్పాటు చేసి రైతులకు కనీస మద్దతు ధర చెల్లించి వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తోంది. వాటిని కస్టమ్ మిల్లింగ్‌కు పంపితే వాటితో మిల్లర్లు దర్జాగా వ్యాపారం చేస్తున్నారు. రాష్ట్రంలో రకరకాల

మిగతా 8వ పేజీలో...



తూతూమంత్రంగా తనిఖీలు

వాస్తవంగా మిల్లర్లు తయారు చేసిన బియ్యాన్ని సివిల్ సప్లయి శాఖకు పంపిస్తే అక్కడ ఆ బియ్యాన్ని ప్రత్యేకంగా కేటాయించిన టెక్నీషన్లు పరిశీలించాలి. మిల్లర్ల వద్ద రంగు మారిన గింజలను సైతం ముందే గుర్తించాలి. కాగా, టెక్నీషియన్లు తూతూమంత్రంగా పరిశీలించి గోదాంలకు పంపించారు. అలాగే రేషన్ షాపుల్లో, మిల్లర్ల వద్ద విజిలెన్స్ అధికారులు తనిఖీలు చేసి అక్కడ బియ్యాన్ని, వరి ధాన్యాన్ని నూకల శాతాన్ని గుర్తించాలి. కానీ, అటువంటిది ఏమీ చేయకపోవడంతో అధికారులు మిల్లర్లతో కుమ్మక్కయ్యారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. వీటన్నింటికి జిల్లాకు చెందిన ఓ ఉన్నతాధికారి మిల్లర్ల ప్రతినిధులతో కుమ్మకై పెద్ద ఎత్తున లావాదేవీలు జరిపినట్లు తెలుస్తోంది.

సమగ్ర విచారణకు ఆదేశాలు

ఈ వ్యవహారమంతా రాష్ట్ర సివిల్ సప్లయి అధికారుల దృష్టికి వెళ్లడంతో సమగ్ర విచారణ జరపాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. అయితే నూకలతో కూడిన బియ్యాన్ని తీసుకునేందుకు ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియ అధికారులు మాత్రం నిరాకరించారు. ఈ బియ్యాన్ని ఇతర రాష్ట్రాలకు తరలిస్తే అక్కడి నుంచి అభ్యంతరాలు వస్తాయనే ఉద్దేశంతోనే వాటిని సేకరించేందుకు ఎఫ్‌సీఐ వారు అంగీకరించలేదు. అయితే ఇటీవల ఇద్దరు మిల్లర్లు స్కామ్‌కు సంబంధించి రిమాండ్ అయిన విషయం తెలిసిందే. వారిని తమ కస్టడీకి ఇవ్వాలని పోలీసులు కోర్టును కోరుతూ రిట్ వేశారు. కోర్టు అనుమతి వస్తే ఆ ఇద్దరు నిందితుల నుంచి ఇంకా బియ్యం స్కామ్‌లకు సంబంధించి మరిన్ని వివరాలు బయటపడే అవకాశాలు ఉన్నాయి.



జలమయమైన ఘట్‌కేసర్‌లోని ప్రధాన రోడ్డు

ఘట్‌కేసర్‌లో దంచికొట్టిన వాన

పరిగిలో కూలిన ఇల్లు ● పొంగిపొర్లిన చింతకుంట వాగు

ఘట్‌కేసర్/పరిగి/ధారూర్, సెప్టెంబరు13(ఆంధ్రజ్యోతి): ఘట్‌కేసర్‌లో శనివారం భారీ వర్షం కురిసింది. ఉదయం నుంచి మేఘావృతంగా ఉండి మధ్యాహ్నం 3.40 గంటల నుంచి 4.30 గంటల వరకు మూడు దఫాలుగా భారీ వర్షం కురిసింది. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఘట్‌కేసర్‌లోని ప్రధాన రోడ్లు చెరువులను తలపించిచాయి. అలాగే రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పరిగి మున్సిపాలిటీలోని వల్లబ్‌నగర్ కాలనీలో షమీమ్‌బేగం ఇల్లు కూలిపోయింది. ఆమె భర్త సంవత్సరం క్రితం మృతి చెందారు. ఆమెకు నలుగురు సంతానం ఉన్నారు. ప్రభుత్వం, అధికారులు స్పందించి ఆర్థిక సహాయం అందించాలని బాధితురాలు కోరుతున్నారు. కాగా, ధారూరులో శనివారం కురిసిన వర్షానికి చింతకుంట వాగు పొంగిపొర్లింది. వాగు పొంగడంతో చింతకుంట నుంచి ధారూరు సంతకు వచ్చిన గ్రామస్తులు తిరుగు ప్రయాణంలో ఇబ్బందులు పడ్డారు. తప్పని పరిస్థితుల్లో నీటి ఉధృతిని దాటి వారు చింతకుంట గ్రామానికి చేరుకున్నారు.



పరిగిలో వర్షానికి కూలిన ఇల్లు

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

పరిగి, సెప్టెంబరు 13(ఆంధ్రజ్యోతి): వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్సై-2 నాగేందర్ అన్నారు. శనివారం పరిగిలో వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. మద్యం తాగి వాహనాలు నడపడం నేరం అన్నారు. వాహనదారులు హెల్మెట్, సీటు బెల్టు తప్పక ధరించాలని సూచించారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవన్నారు.

గ్రామాల్లో తాగునీటి తిప్పలు

● నిలిచిన మిషన్ భగీరథ నీరు

ధారూరు, సెప్టెంబరు 13(ఆంధ్రజ్యోతి):మండలంలోని పలు గ్రామాల్లో ప్రజలు తాగునీటి కోసం తిప్పలు పడుతున్నారు. మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిచిపోవడంతో ఈ పరిస్థితి తలెత్తింది. తాగునీటి సమస్యపై మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పట్టించుకోక ప్రజలు ఇక్కట్లకు గురవుతున్నారు. శనివారం మున్నూరు సోమారం, రుద్రారం, ధారూరు, తరిగోపుల, నర్సాపూర్ గ్రామాల్లో నీటి సమస్య తలెత్తింది. మున్నూరు సోమారంలో తాగునీటి పైపు పగిలి ఎస్సీ కాలనీలో నీటి సరఫరా లేక ట్యాంకర్, బైకులు, ఆటోలపై నీరు తెచ్చుకున్నారు. రుద్రారం, తరిగోపుల, ధారూరు ఇతర గ్రామాల్లో ప్రత్యామ్నాయ నీటి వనరు లేక ప్రజలు వ్యవసాయ బోర్లను ఆశ్రయించారు. తాగునీటి సమస్యపై అధికారులు, పంచాయతీ కార్యదర్శి పట్టించుకోవటంలేదని మున్నూరు సోమారం ఎస్సీ కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పైపులైన్ పగిలి వారం రోజులైనా మరమ్మతులు చేయించలేదన్నారు. గ్రామ శివారు నుంచి వాహనాలపై నీటిని తెచ్చుకుంటున్నామని, వాహనాల్లేని వారు నడుచుకుంటూ పోయి నీళ్లు మోసుకొచ్చుకుంటున్నారని చెప్పారు. నీటి సమస్యపై అధికారులు స్పందించకపోతే ఖాళీ బిందెలతో కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ప్రత్యేక అధికారులు గ్రామాలవైపు కన్నెత్తి చూడటం లేదని, నీటి సమస్యలపై చెప్పినా పట్టించుకోవటం లేదని ప్రజలు మండిపడుతున్నారు. వానకాలంలో నీటి సమస్యలు తామెన్నడూ చూడలేదని, ఇప్పటికైనా అధికారులు నీటి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.



మున్నూరు సోమారంలో ట్యాంకర్ వద్ద నీరు పట్టుకుంటున్న గ్రామస్తులు



మున్నూరుసోమారంలో ఆటోలో బిందెలతో తాగునీరు తీసికెళ్తున్న మహిళలు



రుద్రారంలో హ్యాండ్ బోర్ వద్ద నీరు పట్టుకుంటున్న మహిళలు



యాచారంలో నిరసన తెలుపుతున్న తెలంగాణ ఉద్యమకారులు

ఉద్యమకారులను ఆదుకోండి

ఇబ్రహీంపట్నం/యాచారం, సెప్టెంబరు 13(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులను ఆదుకోవాలని ఉద్యమకారులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమకారుల చైతన్యయాత్ర ఇబ్రహీంపట్నం, యాచారం మండలాల్లో శనివారం నిర్వహించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు కొంతం యాదిరెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల ముందు ఉద్యమకారులకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీని నిలుపుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతీ ఉద్యమకారుడికి 250 గజాల ఇంటిస్థలం కేటాయించాలని కోరారు. ఉద్యమకారులకు గుర్తింపు కార్డులివ్వాలన్నారు. సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి రూ.10వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలన్నారు.ఉద్యమకారుల పిల్లలకు ఉద్యోగాల్లో 20శాతం కేటాయించాలని కోరారు. ఉద్యోగాల భర్తీలో 90శాతం తెలంగాణ రాష్ట్ర వాసులకే కేటాయించాలని అన్నారు. ఇతర రాష్ట్రాల అభ్యర్థులకు ఎట్టి పరిస్థితుల్లో ఉద్యోగాలు కేటాయించొద్దని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉద్యమకారుల సంఘం నాయకులు కిషన్, బి.వీరేశం, కె.శంకర్, యాదయ్య, శ్యామల, నక్క జంగయ్య, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

రైతు సమస్యల పరిష్కారానికి వెనకాడం

ఘట్‌కేసర్, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): 'ఎద్దేడ్చిన ఎవుసం.. రైతేడ్చిన రాజ్యం బాగుపడవ్,' అని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. శనివారం ఘట్‌కేసర్ తహసీల్దార్ కార్యాలయం వద్ద రుణమాఫీ సాధన సమితి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షల నాలుగో రోజు శిబిరం వద్దకు ఎంపీ వచ్చి రైతులకు సంఘీభావం ప్రకటించారు. రైతు సమస్యల పరిష్కారానికి తాను ఎంతదూరమైన వెళ్లేందుకు వెనకాడనని అన్నారు. ప్రభుత్వం రుణమాఫీ ఇప్పటికీ చెల్లించకపోవడం అన్యాయమన్నారు. పోలీసులు ప్రజల కోసం పనిచేయాలేగానీ నాయకుల కోసం కాదన్నారు. రైతుల దీక్షకు తన పూర్తి మద్దతుంటుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రుణమాఫీ చేసిన ప్రభుత్వం ఘట్‌కేసర్, మూడుచింతలపల్లి మండలాల రైతులకు ఎందుకు చేయలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. ఉద్యమాన్ని అణచివేయాలని చూస్తే ప్రజలు కర్రుకాల్చి వాతపెడతారన్నారు. ఇప్పటికైనా రైతులకు రూ.9కోట్ల రుణమాఫీ చెల్లించాలన్నారు. అవసరమైతే తాను సీఎంతో చర్చించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో నాయకులు ఏనుగు సుదర్శన్‌రెడ్డి, శ్రీనివాస్, విక్రంరెడ్డి, రుణమాఫీ సాధన సమితి నాయకులు పాల్గొన్నారు.



రైతులు చేపట్టిన దీక్షలో మాట్లాడుతున్న ఎంపీ ఈటల రాజేందర్

అలైన్‌మెంట్ మార్చే వరకు పోరాటం



దీక్షలో కూర్చున్న భూ నిర్వాసితులకు సంఘీభావం తెలుపుతున్న వేణుగోపాల్, నాయకులు

కడ్తాల్, సెప్టెంబరు 13(ఆంధ్రజ్యోతి): అలైన్మెంట్ మార్చే వరకు పోరాటం కొనసాగిస్తామని కడ్తాల మండల హైటెన్షన్ విద్యుత్ లైన్ భూనిర్వాసితులు అన్నారు. ప్రజాప్రతినిధులు సమస్యను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకుపోయి తమకు అన్యాయం జరగకుండా చూడాలని కోరారు. బీదర్ నుంచి మహేశ్వరం వరకు చేపడుతున్న 765కేవీ హైటెన్షన్ విద్యుత్ అలైన్‌మెంట్‌ను మార్చాలని కోరుతూ కడ్తాలలో నిర్వాసితులు చేపట్టిన రిలే నిరహార దీక్షలు శనివారం ఆరో రోజుకు చేరాయి. దీక్షలో క్యామ సత్యనారాయణ, కందికంటి శ్రీరాములుగౌడ్, గోరటి జంగయ్య, వరికుప్పల అంజయ్య, బాలయ్య కూర్చున్నారు. దీక్ష శిబిరాన్ని మాజీ సర్పంచ్‌లు వేణుగోపాల్, జి.లక్ష్మీనర్సింహారెడ్డి, రాజకీయ పార్టీల, ప్రజాసంఘాల నాయకులు సందర్శించి రైతులకు సంఘీభావం ప్రకటించారు. టవర్ల పనులు నిలిపివేసి అలైన్‌మెంట్ మార్చాలని ప్రభుత్వాన్ని కోరారు. పంట పొలాల మీదుగా లైన్ వేస్తే తాము ఉపాధి కోల్పోయి రోడ్డున పడతామన్నారు. ఇతర ప్రాంతాల మీదుగా ఉన్న అలైన్‌మెంట్‌ను కొందరు పారిశ్రామికవేత్తల ఒత్తిడితో కడ్తాల మీదుగా మార్చడం సరికాదని నాయకులన్నారు. ప్రజలకు, రైతులకు మేలు జరిగేలా ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కడారి రామకృష్ణ, బీసీ సంఘం మండలాధ్యక్షుడు పి.వెంకటేశ్, యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు రాఘవేందర్, ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు రమేశ్, అంబేడ్కర్ యువన సంఘాల నాయకుడు దాసు పాల్గొన్నారు.

సీపీఆర్‌తో ప్రాణ రక్షణ

● అందరూ అవగాహన పెంచుకోవాలి
● సీనియర్ సివిల్ జడ్జి స్వాతిరెడ్డి



సీపీఆర్ విధానాన్ని వివరిస్తున్న డాక్టర్ చందులాల్ రాథోడ్, చిత్రంలో షాద్‌నగర్ సీనియర్ సివిల్ జడ్జి స్వాతిరెడ్డి

షాద్‌నగర్ అర్బన్, సెప్టెంబరు 13(ఆంధ్రజ్యోతి): గుండెపోటుకు గురవుతున్న వారి ప్రాణాలను సీపీఆర్‌తో రక్షించొచ్చని షాద్‌నగర్ సీనియర్ సివిల్ జడ్జి ఎస్.స్వాతిరెడ్డి తెలిపారు. షాద్‌నగర్ కోర్టు సముదాయంలో విజయ కార్డియక్ హాస్పిటల్స్ ఎండీ డాక్టర్ చందులాల్ రాథోడ్ ఆధ్వర్యంలో శనివారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. జడ్జీలు, న్యాయవాదులు, ఇతరులకు వైద్య పరీక్షలు చేశారు. గుండె పోటుకు గురైన వారికి సీపీఆర్ చేసి ప్రాణాలను ఎలా రక్షించాలో చందులాల్‌రాథోడ్ వివరించారు. గుండెపోటుకు గురైన వెంటనే సీపీఆర్ చేస్తే 30శాతం మందికి ప్రాణాలు నిలుస్తాయని చెప్పారు. గుండెపోటుతో అపస్మారక స్థితికి చేరిన వారిని వెల్లికిలా పండుకోబెట్టి గుండె కొట్టుకునేలా చేయడమే సీపీఆర్ అన్నారు. అంబులెన్స్ వచ్చే వరకుగానీ 45నిమిషాల పాటుగానీ సీపీఆర్ చేయాలన్నారు. ప్రతి 30సెకండ్లకు ఒక్క క్షణం ఆగి, రక్తం గుండెలోకి వచ్చీపోయేలా సీపీఆర్ చేస్తే ప్రాణాలు దక్కుతాయని తెలిపారు. ఈ పరిస్థితుల్లో నీరు తాగించొద్దని డాక్టర్ చెప్పారు. జడ్జి ఎస్.స్వాతిరెడ్డి మాట్లాడుతూ.. సీపీఆర్ విధానాన్ని న్యాయవాదులు నేర్చుకుని, ప్రజల్లో అవగాహన కల్పించాలని కోరారు. తాను సిద్దిపేట కోర్టులో పనిచేసిన సమయంలో కోర్టు ఆవరణలో ఓ మహిళకు గుండెపోటు రాగా సీపీఆర్ చేసి ప్రాణాలను కాపాడామని తెలిపారు. సీపీఆర్ విధానంపై అవగాహన కల్పిస్తున్న రాథోడ్‌ను అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సివిల్ జడ్జి రవి, అదనపు మున్సిఫ్ మేజిస్ట్రేట్ ఎం.సాహితి, బార్ అసోసియేషన్ చైర్మన్ వేణుగోపాల్ రావు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

కార్మికుల వేతనాల్లో కోత అన్యాయం

తాండూరు రూరల్, సెప్టెంబరు 13(ఆంధ్రజ్యోతి): తాండూరు మండలం కరన్‌కోట్ సీసీఐ కర్మాగారంలో ప్యాకింగ్ ప్లాంట్ కార్మికులకు జీతంలో కోత విధించడం అన్యాయమని కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ రాజ్‌కుమార్ అన్నారు. శనివారం మండలంలోని కరన్‌కోట్ సీసీఐ కర్మాగారంలో ప్యాకింగ్ ప్లాంట్ కార్మికుల తరపున ఆయన జీఎంకు వినతిపత్రం అందజేశారు. ప్యాకింగ్ ప్లాంట్ కర్మాగారంలో కార్మికులకు రోజుకు రూ.610 వేతనం వచ్చేదని, ప్రస్తుతం ప్రతీ కార్మికుడికి రూ.100 చొప్పున కోత విధిస్తున్నారని, ఇది అన్యాయం అన్నారు. ప్యాకింగ్ ప్లాంట్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా యాజమాన్యం కాంట్రాక్టర్‌తో చర్చించి వేతన కోత తీసేయాలని కోరారు. లేకుంటే ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఆయనతో కార్మిక నాయకుడు దస్తప్ప ఉన్నారు.

రైతాంగ సాయుధ పోరాటం చారిత్రక మలుపు

హయత్‌నగర్, సెప్టెంబరు 13(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ఒక చారిత్రక మలుపని ప్రముఖ వక్త, ఆవాజ్ రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు అబ్బాస్ అన్నారు. శనివారం తుర్కయంజాల్‌లోని అరుణ కన్వెన్షన్‌లో 'తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం-వాస్తవాలు, వక్రీకరణలు' అనే అంశంపై జిల్లా టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో సెమినార్ నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు గోపాల్‌నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అబ్బాస్ మాట్లాడుతూ.. 1946 సెప్టెంబరు 11న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ప్రారంభమైందన్నారు. నిజాం ప్రభుత్వం, రజాకార్లు జరిపిన దమనకాండకు ఎదురొడ్డి నిలిచిన ఏకైక పార్టీ కమ్యూనిస్టు అన్నారు. నాటి జరిగిన విషయాలను ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. మేధావులు మౌనంగా ఉంటే చరిత్రను వక్రీకరిస్తారని ఆందోళన వ్యక్తం చేశారు. నిజాం ప్రభుత్వ అరాచకాలు, రజాకార్ల దాడులపై కమ్యూనిస్టు పార్టీ తిరుగుబాటు చేసి ప్రజలకు రక్షణగా నిలిచిందన్నారు. మతోన్మాదుల దుష్ప్రచారాలను వివరించారు. కార్యక్రమంలో తెలంగాణ యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జంగయ్య, సీపీఎం జిల్లా కార్యదర్శి పి.యాదయ్య, యూటీఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి వెంకటప్పయ్య, నాయకులు రాములయ్య, సుగంధ, నాయకులు కిషన్, కస్సనా, బి.రాములయ్య, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఉమెన్ ఎంపవర్మెంట్ బోర్డు చైర్మన్ సత్యం

కేంద్ర పథకాలను తెలుసుకోవాలి

వికారాబాద్, సెప్టెంబరు 13(ఆంధ్రజ్యోతి):మహిళాభ్యున్నతి, విద్యా అవకాశాలు, స్వయం ఉపాధికి కేంద్ర ప్రభుత్వ పథకాల తెలుసుకోవాలని రాష్ట్ర సోషల్ జస్టిస్ అండ్ ఉమెన్ ఎంపవర్మెంట్ బోర్డు చైర్మన్ దోర్నాల్ సత్యం అన్నారు. శనివారం వికారాబాద్‌లో పర్యటించి జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు ఆయన బోర్డు విధివిధానాలు, సభ్యుల బాధ్యతలను వివరించారు. వెనకబడిన తరగతులు, మధ్య తరగతి మహిళల అభివృద్ధికి పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాయగారి వేమారెడ్డి, బైరిశెట్టి శశిధర్, కావలి శ్రీధర్, తుమ్మ వీరస్వామి, జిల్లా కమిటీ సభ్యులు పాండుగౌడ్, రాములు, రాజేందర్ గౌడ్, మహేశ్, ప్రవీణ్, నర్సింలు, శ్రీనివాస్, అరుణ్, దత్తాత్రేయ పాల్గొన్నారు.

ప్రమోషన్లతో ఖాళీలు భర్తీ చేయాలి

ఇబ్రహీంపట్నం,సెప్టెంబరు13(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో మిగిలిపోయిన ఖాళీ పోస్టులను అర్హత కల్గిన ఉపాధ్యాయులకు ప్రమోషన్లు ఇచ్చి భర్తీ చేయాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పుట్టపాక ప్రవీణ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇబ్రహీంపట్నంలో శనివారం జరిగిన ఎస్టీయూ సెక్టార్ సర్వసభ్య సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గెజిటెడ్ హెచ్ఎంలు, ఉన్నత పాఠశాలల్లో సబ్జెక్టు అధ్యాపకుల పోస్టులు చాలా మిగిలిపోయాయని చెప్పారు. వీటి భర్తీకి అర్హత ఉన్న టీచర్లకు ప్రమోషన్లు ఇచ్చి భర్తీ చేయాలని కోరారు. సంవత్సరం పాటు పదోన్నతులు కల్పించకుంటే రిటైరయ్యే చాలా మంది ఉపాధ్యాయులు అదే క్యాడర్‌తో ఉద్యోగ విరమణ పొందుతారని, దీంతో వారు నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం గెజిటెడ్ హెచ్ఎంగా ప్రమోషన్ పొందిన కంబాలపల్లి జగన్‌మోహన్‌ను సన్మానించారు. కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పాండురంగారెడ్డి, ఏఐఎస్టీఎఫ్ ఉపాధ్యక్షుడు పరమేశ్, నాయకులు శ్రీనివాసరావు, బాలకృష్ణ, శ్రీనివాస్, మల్లేశ్, రాజు, తిరుమలేశ్, భాస్కర్‌నాయక్, నారాయణరెడ్డి, పాండు, లింగం, చంద్రశేఖర్ పాల్గొన్నారు.



సెక్టార్ కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్

SUPER HIT నేడే చూడండి



సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound 11.30,2.30,6.00,9.15
శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.15,9.30
కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.30,6.00,9.15
భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.45,6.30,9.45



దేవి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND



సంధ్య 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

GEETHA FILM DISTRIBUTORS

ఈనెల 19న బ్రహ్మాండమైన విడుదల



సప్తగిరి 70 ఎం ఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

ప్రతి సమీక్షకుడి నోటి నుండి ఒకే మాట
"ఇటువంటి స్క్రీన్‌ప్లే భారతీయ సినిమాల్లో ఎప్పుడూ రాలేదు"
ఈనెల 19న బ్రహ్మాండమైన విడుదల



మీ అభిమాన థియేటర్లలో
ONE DOUBLE ENTERTAINMENTS 9581962726

బుగ్గ క్షేత్రంలో మౌలిక సౌకర్యాలు కల్పిస్తాం



బుగ్గ రామలింగేశ్వరాలయం వద్ద అధికారులు

మంచాల, సెప్టెంబరు 13(ఆంధ్రజ్యోతి): ఆరుట్ల సమీపంలో గల బుగ్గ క్షేత్రంలో భక్తుల కోసం సౌకర్యాలు కల్పిస్తామని మంచాల ప్యాక్స్‌చైర్మన్ వెదిరె హన్మంతరెడ్డి తెలిపారు. వివిధ శాఖల అధికారులతో కలిసి శనివారం బుగ్గ రామలింగేశ్వర క్షేత్రాన్ని సందర్శించారు. ఆయన మాట్లాడుతూ.. బుగ్గ జాతర నవంబరు 5 నుంచి ప్రారంభమవుతుందని, 15రోజులు జరిగే కార్తీక మాస ఉత్సవాల్లో భక్తులు పెద్దసంఖ్యలో పుణ్యస్నానాలు ఆచరిస్తారని తెలిపారు. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సహకారంతో బుగ్గ క్షేత్రంలో భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఎంపీడీవో బాలశంకర్, తహసీల్దార్ ప్రసాద్‌రావు, ఈవోఆర్డీ ఉమారాణి, ఆలయ కమిటీ సభ్యులు రమణారెడ్డి, ఆనంగళ్ల యాదయ్య, దాసరమోని రమేష్, ఎన్నుదుల సురేష్, మానిపాటి వెంకటేష్, మాదగోని జంగయ్యగౌడ్, సాతిరి శంకరయ్య పాల్గొన్నారు.

భూ నిర్వాసితులకు మేలు జరిగేలా నిర్ణయం



ఎమ్మెల్యే కసిరెడ్డికి వినతిపత్రం ఇస్తున్న నిర్వాసితులు

ఆమనగల్లు, సెప్టెంబరు 13(ఆంధ్రజ్యోతి): రీజినల్ రింగ్ రోడ్డు భూ నిర్వాసితులకు మేలు జరిగేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. కాంగ్రెస్ ఎప్పుడూ రైతుల పక్షమేనని చెప్పారు. అన్నెబోయిన్‌పల్లి, బ్రాహ్మణపల్లి, చంద్రాయన్‌పల్లి గ్రామాలకు చెందిన ట్రిపుల్‌ఆర్ నిర్వాసితులు శనివారం ఎమ్మెల్యేను హైదరాబాద్‌లో కలిశారు. ట్రిపుల్‌ఆర్‌ను పాత అలైన్‌మెంట్ ప్రకారమే చేపట్టాలని నిర్వాసిత రైతులు కోరారు. పొలాల మీదుగా ట్రిపుల్‌ఆర్ నిర్మించి తమను రోడ్డుపాల్జేయొద్దని ఎమ్మెల్యేను కోరారు. ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి తమకు అన్యాయం జరుగకుండా చూడాలని కసిరెడ్డిని అభ్యర్థించారు. ఈ విషయం సీఎం రేవంత్ రెడ్డికి వివరిస్తానని ఎమ్మెల్యే తెలిపినట్లు వారు పేర్కొన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఆయా గ్రామాల రైతులు, నాయకులు ఉన్నారు.

కాంగ్రెస్‌తోనే పేదలకు సంక్షేమ ఫలాలు



దివ్యాంగుడి సమస్యను తెలుసుకుంటున్న లక్ష్మారెడ్డి

కందుకూరు, సెప్టెంబరు 13(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం ఇన్‌చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం దాసర్లపల్లికి చెందిన కాంగ్రెస్ నాయకులు గ్రామ దివ్యాంగుల సమస్యలను వివరించడానికి తుక్కుగూడలోని కేఎల్లార్ క్యాంపు కార్యాలయానికి వెళ్లారు. బీఆర్ఎస్ హయాంలో అమలు చేయని పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోందని ఆయన తెలిపారు. తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాలేదని దివ్యాంగుడు మల్లేశ్ కేఎల్లార్ దృష్టికి తీసుకెళ్లాడు. దాంతో ఆయన వెంటనే స్పందించి హౌసింగ్ బోర్డు అధికారికి ఫోన్‌చేసి అతడికి ఇల్లు మంజూరు చేయించారు. మహేశ్వరం ఏఎంసీ డైరెక్టర్ యుగేందర్‌గౌడ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ల అనుభవం పార్టీకి అవసరం

● హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ



సత్యనారాయణను పరామర్శిస్తున్న బండారు దత్తాత్రేయ

కీసర రూరల్, సెప్టెంబరు 13(ఆంధ్రజ్యోతి): సీనియర్ల అనుభవం పార్టీకి ఎంతో అవసరమని హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. శనివారం నాగారంలో ఉంటున్న బీజేపీ నాయకుడు సత్యనారాయణను పరామర్శించేందుకు దత్తాత్రేయ వచ్చారు. నాయకులు ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం పార్టీ విషయాలపై సమీక్షించారు. కార్యక్రమంలో నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి, నాయకులు మల్లారెడ్డి, సురేష్, శ్యాం, తిరుమల్‌రెడ్డి, బిజ్జ శ్రీనివాస్‌గౌడ్, కందాడి సత్తిరెడ్డి, రవీందర్‌రెడ్డి, నాగరాజు, ఇతర నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

హరినామ సంకీర్తనలో భజన మండలి సభ్యులు



తిరుమలలో హరినామ సంకీర్తన చేస్తున్న భజన మండలి సభ్యులు

కొడంగల్ రూరల్, సెప్టెంబరు13(ఆంధ్రజ్యోతి): టీటీడీ నిర్వహించే అఖండ హరినామ సంకీర్తన కార్యక్రమంలో శనివారం రుద్రారానికి చెందిన శ్రీ వీరాంజనేయస్వామి భజన మండలి సభ్యులు పాల్గొన్నారు. రెండు రోజుల క్రితం ఈ భజన మండలి సభ్యులు తిరుమల తరలివెళ్లారు. 2012 నుంచి ఏటా రెండు రోజులు తిరుమలలో వారు భజన చేస్తున్నారు. ఈ నెల 12, 13 తేదీల్లో తిరుమలలో అఖండ హరినామ సంకీర్తన కార్యక్రమంలో పాల్గొన్నట్లు భజన మండలి సభ్యులు తెలిపారు. భజన మండలి సభ్యులు సంగమేష్, మనోహర్, మాజీ సర్పంచ్ టి.సాయిలు, బన్సీలాల్, నాగరాజు, అంబయ్యగౌడ్, మోహన్‌రెడ్డి, టి.సందప్ప, సి.శేఖర్, వి.రాజేష్, పి.శివ తదితరులు పాల్గొన్నారు.

బాపల్లి తండా భూ సమస్యలు పరిష్కరించాలి



సీఎం రేవంత్‌రెడ్డితో సంతోష్

బొంరాస్‌పేట్, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బాపల్లి తండా భూ సమస్యను పరిష్కరించాలని కాంగ్రెస్ యువజన నాయకుడు బాపల్లి సంతోష్‌నాయక్ కోరారు. శనివారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన ఆయన వినతిపత్రం అందించారు. స్పందించిన సీఎం రేవంత్‌రెడ్డి దీర్ఘకాలిక భూ సమస్యలు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం అవుతాయని తెలిపినట్లు ఆయన పేర్కొన్నారు. జిల్లా స్థాయి రెవెన్యూ అధికారులతో కమిటీ ఏర్పాటుతో గ్రామాల్లో భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని సీఎం హామీ ఇచ్చినట్లు తెలిపారు.

అభివృద్ధికి నిధుల మంజూరు హర్షణీయం

చేవెళ్ల, సెప్టెంబరు 13(ఆంధ్రజ్యోతి):మండల అభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి నిధులు మంజూరు చేయడం హర్షణీయమని చేవెళ్ల మాజీ జెడ్పీటీసీ మర్పల్లి మాలతికృష్ణారెడ్డి, ముడిమ్యాల్ ప్యాక్స్ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి అన్నారు. శనివారం కాంగ్రెస్ చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు బుయ్యని శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో క్యాంప్ కార్యాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. వారు మాట్లాడుతూ చేవెళ్లకు రూ.9.9కోట్ల హెచ్‌ఎండీఏ నిధులు మంజూరు చేసిన సీఎంకు, ఎమ్మెల్యే యాదయ్యకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఎమ్మెల్యే కృషివల్లనే మండలానికి ప్రత్యేకంగా నిధులు వచ్చాయన్నారు.

అవే బారులు.. యూరియా వెతలు



ధారూరు: మోమిన్‌కుర్దులో లైన్లో నిలబడిన రైతులు



చౌదరిగూడ: లాల్‌పహాడ్‌లో యూరియా కోసం వచ్చిన రైతులు



దోమ: మోత్కూర్ ఆగ్రోస్ సెంటర్ వద్ద బారులు తీరిన రైతులు



యాలాలలో యూరియా కోసం పడిగాపులు కాస్తున్న రైతులు

యాలాల/ధారూరు/చౌదరిగూడ/దోమ,సెప్టెంబరు 13(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లా రైతులను యూరియా కొరత వేధిస్తోంది. 20 రోజులుగా రైతులకు సరిపడా యూరియా అందడం లేదు. ఉదయం నుంచే ఆగ్రోస్ కేంద్రాలు, రైతు వేదికలు, ఫర్టిలైజర్ దుకాణాలు, సొసైటీ కార్యాలయాలు.. ఇలా ఎక్కడ యూరియా విక్రయిస్తున్నారని తెలిస్తే అక్కడ రైతులు లైన్లు కడుతూ పాట్లు పడుతున్నారు. శనివారం యాలాలలో ఉదయం నుంచి వ్యవసాయ కేంద్రం వద్ద రైతులు గంటల తరబడి లైన్లో నిల్చున్నారు. ఒక్కొక్కరికి రెండు బస్తాల చొప్పున అధికారులు అందజేశారు. ధారూరు మండలం మోమిన్‌కుర్దులో ఆగ్రోస్ కేంద్రం వద్ద యూరియా కోసం క్యూ కట్టారు. మోమిన్‌కుర్దు, రాజాపూర్, అంతారం, మోమిన్‌కలాన్ గ్రామాల రైతులు ఉదయం నుంచే తరలివచ్చారు. ఏఈవో మల్లేశం 251టోకెన్లు జారీచేశారు. 450 బస్తాలు రాగా 180 మందికి రెండు బస్తాల చొప్పున, 71మరో మందికి ఒక్కో బస్తా పంపిణీ చేశారు. యూరియా కోసం రైతులు ఆందోళన చెందొద్దని, సరిపడా యూరియాను వస్తుందని జిల్లేడ్ చౌదరిగూడ ఏవో రాజేందర్‌రెడ్డి చెప్పారు. ఎదిర రైతు వేదికలో, లాల్‌పహాడ్ ఫర్టిలైజర్ దుకాణాల్లో యూరియాను పంపిణీ చేశారు. దోమ మండలం మోత్కూర్, దిర్సంపల్లిలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాల్లో 30టన్నుల యూరియాను అధికారులు సరఫరా చేశారు. రైతులు తరలిరావడంతో కొందరికే లభించింది. అధికారులు సరిపడా యూరియాను సరఫరా చేయాలని కోరారు.

సిబ్బంది లేక ఇబ్బంది

● ఆమనగల్లు మునిసిపాలిటీలో పోస్టులు ఖాళీ

● 23 మంది ఉద్యోగులకు గాను నలుగురే రెగ్యులర్ అధికారులు

● సేవలందక ప్రజల ఇక్కట్లు



ఆమనగల్లు మున్సిపల్ కార్యాలయం

ఆమనగల్లు,సెప్టెంబరు 13(ఆంధ్రజ్యోతి): ఆమనగల్లు మున్సిపల్ కార్యాలయంలో అధికారులు, సిబ్బంది పోస్టుల ఖాళీతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. ఉన్నవారిపై పనిభారం ఎక్కువవుతోంది. ఈ కార్యాలయంలో కమిషనర్, ముగ్గురు రెగ్యులర్ ఉద్యోగులు మాత్రమే ఉన్నారు. 15 వార్డులకు ఒకే వార్డు అధికారి ఉన్నారు. 23 పోస్టులకు నలుగురు రెగ్యులర్, ఇద్దరు ఇన్‌చార్జి అధికారులు పనిచేస్తున్నారు.దీంతో ప్రజలకు మెరుగైన సేవలందడం లేదు. టీపీవో, ఏఈ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రెగ్యులర్ ఉద్యోగులు లేక నిర్వహణ, పర్యవేక్షణకు ఇబ్బందికరంగా మారింది. వడ్డెపల్లి మున్సిపల్ టీపీవో వరప్రసాద్ ఆమనగల్లు, ఆదిబట్లకు ఇన్‌చార్జిగా ఉన్నారు. వారు వారంలో రెండు రోజులే ఆమనగల్లు వస్తున్నారు. ఇళ్ల నిర్మాణాలపై పర్యవేక్షణ కొరవడింది. పెద్ద అంబర్‌పేట ఏఈ శ్రీనివాసులు ఇన్‌చార్జిగా ఉన్నారు. వారంలో ఒకటి రెండు రోజులే వస్తున్నారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ లేక పారిశుధ్య పనులను పర్యవేక్షించే వారు లేరు. సీనియర్ అకౌంటెంట్ హిమబిందు మూడు నెలల క్రితం జూనియర్ లెక్చరర్‌గా ఎంపికై వెళ్లడంతో ఆ పోస్టు ఖాళీగానే ఉంది. రెండు జూనియర్ అసిస్టెంట్, సీనియర్ అసిస్టెంట్ పోస్టులూ వేకెన్సీ ఉన్నాయి. రెండేళ్ల క్రితం రెవెన్యూ శాఖ నుంచి వార్డు అధికారులు, జూనియర్ అసిస్టెంట్లు చేరినా వారిలో 13మంది గ్రామ పాలన అధికారులుగా రిక్రూటై రిలీవయ్యారు. ఇప్పుడు 14 వార్డు అధికారుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. రిలీవైన వారి స్థానంలో కొత్తవారిని నియమించకుంటే సమస్యలు జఠిలం అవుతాయి. మున్సిపల్ కమిషనర్ శంకర్‌నాయక్ అన్నీ తానై చూసుకుంటున్నారు. వార్డు ఆఫీసర్లు లేక ఇందిరమ్మ ఇళ్ల బిల్లుల్లో ఆలస్యమవుతోంది. ప్రభుత్వం వెంటనే ఖాళీ పోస్టులను భర్తీచేయాలని ప్రజలు కోరుతున్నారు.



బాల్య వివాహాల నిర్మూలనపై భూకైలాస్ ఆలయంలో పురోహితులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న సాధన ఎన్జీవో జిల్లా కో-ఆర్డినేటర్ రమేష్‌యాదవ్

బాల్య వివాహాలను నిర్మూలించాలి

తాండూరు రూరల్, సెప్టెంబరు 13(ఆంధ్రజ్యోతి): బాల్య వివాహాలను రూపుమాపాలని సాధన ఎన్జీవో జిల్లా కో-ఆర్డినేటర్ రమేష్‌యాదవ్ అన్నారు. శనివారం తాండూరులోని భావిగి భద్రేశ్వరస్వామి ఆలయం, కాళికాదేవి ఆలయం, కోకట్ సాయిబాబా ఆలయం, అంతారంలోని భూకైలాస్ ఆలయాల్లో బాల్య వివాహాలను నిర్మూలించాలని కోరుతూ పురోహితులతో ప్రతిజ్ఞ చేయించారు. రమేష్ మాట్లాడుతూ జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనకు పురోహితులు, పాస్టర్లు, ఖాజీలు సహకరించాలని కోరారు. అమ్మాయిలకు 18ఏళ్లు, అబ్బాయిలకు 21ఏళ్లు నిండిన తర్వాతనే పెళ్లి చేయాలని స్పష్టం చేశారు. బాల్య వివాహం చేస్తున్నట్టు తెలిస్తే చైల్డ్‌లైన్ 1098, డయల్ 100కు సమాచారం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు నర్సింహులు, రమేష్, రోజా, శ్రీనివాస్‌రెడ్డి, పురోహితులు కిరణ్, తిరుమలరావు, నర్సింహులు, జగదీశ్వర్, మల్లికార్జున్ పాల్గొన్నారు.

వచన రచనల్లో మేటి.. కవి కోటం చంద్రశేఖర్

● తెలుగు విశ్వవిద్యాలయం కీర్తి పురస్కారానికి ఎంపిక



పురస్కారం అందుకుంటున్న చంద్రశేఖర్(ఫైల్)

తాండూరు, సెప్టెంబరు 13(ఆంధ్రజ్యోతి): తాండూరు ప్రాంతానికి చెందిన బ్యాంకు రిటైర్డ్ ఉద్యోగి కోటం చంద్రశేఖర్ తెలుగు సాహిత్యంలో వచన రచనలు, కవిత్వం ప్రవృత్తిగా ముందుకెళుతున్నారు. ఏపీ గ్రామీణ వికాస్ బ్యాంకు హకీంపేట్(కోస్గి మండలం)లో మేనేజర్‌గా రిటైరైన చంద్రశేఖర్ క్షిపణి, ఆవిష్కరణ, సమ్మోహనం అనే మూడు పుస్తకాలను రచించారు. 2వేలకుపైగా కవితలు రాశారు. 1995లో డాక్టర్ సి.నారాయణరెడ్డి నుంచి సాహితీ పురస్కారాన్ని పొందారు. 2004లో అమెరికా తెలుగు సంఘం నిర్వహించిన తెలుగు రచనల పోటీల్లో 'మౌనం ఇద్దరి మధ్య' కవితకు బహుమతి పొందారు.2007లో రాష్ట్రస్థాయి ఉత్తమ కావ్యం, రంజని కుందుర్తి, ఎక్స్‌రే అవార్డు పొందారు. 2014లో కరీంనగర్ శాతవాహన విశ్వవిద్యాలయం కవిత్వ విభాగంలో ముదిగంటి వెంకటనర్సింహారెడ్డి సాహితీ పురస్కారాన్ని అందజేసింది. కళాభారతి సంస్థ కళాహంస పురస్కారం ఇచ్చింది. 2015లో తెలంగాణ సాహితీ పురస్కారాన్ని అందుకున్నారు. చంద్రశేఖర్ ప్రపంచ తెలుగు మహాసభల్లో వచన కవిత్వాన్ని పఠించారు. తాజాగా సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం కీర్తి పురస్కారానికి ఎంపికయ్యారు. ఈ నెల 23న అవార్డును అందుకోనున్నారు.

అత్యాధునిక వసతులతో అంగన్‌వాడీ కేంద్రాలు

● షాద్‌నగర్ నియోజకవర్గానికి 28 భవనాల మంజూరు : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): షాద్‌నగర్ నియోజకవర్గానికి 28అంగన్‌వాడీ భవనాలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు. వీటిని రూ.7.14కోట్లతో ఆధునిక వసతులతో నిర్మిస్తామని చెప్పారు. శనివారం ఆయన క్యాంప్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గంలోని చాలా అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు లేనందున వాటిల్లో పనిచేస్తున్న ఆయాలు, టీచర్లు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లామని తెలిపారు. మండల కేంద్రాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలకు భవనాల కోసం ప్రభుత్వంతో కొట్లాడి మంజూరు చేయించానన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా విద్యకు అత్యంత ప్రాధాన్యమిస్తున్నారని, అంగన్‌వాడీ కేంద్రాలు మొదలుకుని పీజీ వరకు నాణ్యమైన విద్య, ఆహారం అందిస్తూ విద్యను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేసేందుకే విద్యా శాఖను సీఎం తనవద్దే ఉంచుకున్నారని, రాష్ట్రంలో ఒక్కోటి రూ.200కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు ఏర్పాటు చేస్తున్నారన్నారు. దాతల సహకారంతో తాను ప్రభుత్వ జూనియర్ కళాశాలను కార్పొరేట్ స్థాయిలో నిర్మాణాన్ని చేపట్టినట్లు తెలిపారు. గతంలో ఈ కళాశాలలో 600మంది విద్యార్థులుంటే ప్రస్తుతం వెయ్యి మంది ఉన్నారని చెప్పారు.

పేదల ఆరోగ్యమే లక్ష్యం

పేదలకు సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే శంకర్ అన్నారు. క్యాంప్ కార్యాలయంలో 28మందికి రూ.11.16లక్షలు విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. పేదల ఆరోగ్యం విషయంలో ప్రభుత్వం శ్రద్ధ తీసుకుంటుందన్నారు. వారి చికిత్సకు అవసరమయ్యే నిధులు సమకూరుస్తుందన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీలు విశాల శ్రావణ్‌రెడ్డి, వెంకట్రాంరెడ్డి, గోపాల్, శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.



ఉపాధ్యాయురాలిని సన్మానిస్తున్న ఎంఈవో శంకరయ్య

విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దాలి

మేడ్చల్ టౌన్, సెప్టెంబరు 13(ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయులు పాఠాలు బోధించడంతో పాటు విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దాలని మేడ్చల్ ఎంఈఓ శంకరయ్య అన్నారు. మేడ్చల్‌లోని సెయింట్ క్లారెట్ పాఠశాలలో శనివారం రికగ్నైజ్డ్ స్కూల్స్ అసోసియేషన్ తరపున ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. పలువురు టీచర్లను సన్మానించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎంఈఓ మాట్లాడుతూ... సమాజంలో గౌరవప్రద వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని అన్నారు. తరగతి గదుల్లో కేవలం పాఠాలు బోధించటంతో పాటు విద్యార్థులకు జీవతపాఠాలు నేర్పి వారు ఉన్నత స్థాయికి ఎదిగే విధంగా చూడాలన్నారు. కార్యక్రమంలో వక్తలు ఆజాద్ అహ్మద్, ట్రెస్మా జిల్లా నాయకులు మంజుల ప్రకాశ్, గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించాలి



సమావేశంలో మాట్లాడుతున్న తెలంగాణ విమోచన కమిటీ కన్వీనర్ శ్రీవర్ధన్‌రెడ్డి

నందిగామ, సెప్టెంబరు 13(ఆంధ్రజ్యోతి): తెలంగాణ స్వాతంత్ర్య అమరుల త్యాగాలు ప్రజలందరికీ తెలియాలని, తెలంగాణ ప్రభుత్వం సెప్టెంబరు 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించాలని తెలంగాణ విమోచన కమిటీ కన్వీనర్ శ్రీవర్ధన్‌రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం నందిగామలో ఆయన బీజేపీ నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. వీరుల పోరాటాల వల్లనే నిరంకుశ పాలన నుంచి తెలంగాణకు విముక్తి లభించిందని, తెలంగాణ చరిత్రను అన్ని తరాలకు తెలియజేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. 17న ప్రతీ బూత్‌లో జాతీయ పతాకాన్ని ఎగరవేస్తామన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు అరవింద్‌చారి, ప్రభాకర్‌చారి, విక్రాంత్‌గౌడ్, మోహన్‌సింగ్, సుధాకర్, చెన్నయ్య, లక్ష్మణ్, ప్రవీణగౌడ్, శ్రీనివాస్, హేమంత్, నర్సింహాగౌడ్, శ్రీధర్‌చ రాజశేఖర్, కుమార్, సత్యం పాల్గొన్నారు.

సీఎం కృషితో గురుకులాలు బలోపేతం

● సంక్షేమశాఖ మంత్రి లక్ష్మణ్‌కుమార్



జాతీయ సెమినార్‌లో మాట్లాడుతున్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

షాద్‌నగర్ అర్బన్, సెప్టెంబరు13(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ గురుకుల విద్యా సంస్థలను బలోపేతం చేసి, పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించేందుకు కృషిచేస్తామని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ తెలిపారు. షాద్‌నగర్‌లోని తెలంగాణ ఎస్టీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ, పీజీ బాలికల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నీత పోలె ఆధ్వర్యంలో చేపట్టిన రెండు రోజుల ఏఐ జాతీయ కాన్ఫరెన్స్ శనివారం రాత్రి ముగిసింది. స్థానిక కుంట్ల రాంరెడ్డి గార్డెన్‌లో జరిగిన కార్యక్రమానికి మంత్రి లక్ష్మణ్‌కుమార్ హాజరై మాట్లాడారు. విద్యాభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం మోడల్ రాష్ట్రం కావాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పనిచేస్తున్నారన్నారు. ప్రతీ నియోజకవర్గంలో రూ.200కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను నిర్మిస్తున్నారని గుర్తుచేశారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల గురుకుల విద్యా సంస్థలకు సైతం సొంత భవనాలు నిర్మించి, సౌకర్యాలను పెంచేందుకు సీఎం, డిప్యూటీ సీఎంలు సంసిద్ధం వ్యక్తం చేశారని తెలిపారు. వచ్చే ఆరు నెలల్లో నిధులు తెచ్చి విద్యా సంస్థల బలోపేతానికి శ్రీకారం చుడతామన్నారు. ఏఐ టూల్స్‌పై విద్యార్థులు అవగాహన పెంచుకుంటే విద్యా, ఉద్యోగం, వ్యాపార రంగాల్లో రాణిస్తూ, ఉన్నత స్థాయికి ఎదుగుతారన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కోరిక మేరకు జహంగీర్ పీర్ దర్గాకు 8కోట్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. గురుకుల విద్యా సంస్థలకు సొంత భవనాలు నిర్మించాలని మంత్రిని కోరారు. గత ప్రభుత్వంలో నిరాదరణకు గురైన ప్రభుత్వ విద్యావిధానాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గాడిలోపెట్టిందని, సమస్యలను పరిష్కరిస్తోందని చెప్పారు. ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ విద్యా సంస్థల కార్యదర్శి కె.సీతాలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగేలా సౌకర్యాలను కల్పిస్తూ, నాణ్యమైన విద్యను అందిస్తున్నామని తెలిపారు. అవకాశాలను అందిపుచ్చుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. అంతకుముందు మంత్రిని సన్మానించారు. కార్యక్రమంలో అధికారులు కె.వేణుగోపాల్‌రావు, లింగారెడ్డి, కె.నాగార్జునరావు, బాల్‌రాజ్, రాజ్‌బాబు, సూర్యప్రకాశ్, నటరాజ్ పాల్గొన్నారు.

సంక్షేమ గురుకుల కాలేజీని సందర్శించిన

ఏపీ సోషల్ వెల్ఫేర్ కార్యదర్శి

ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబరు13(ఆంధ్రజ్యోతి):ఘట్‌కేసర్ మున్సిపాలిటీ అంకుశాపూర్‌లోని తెలంగాణ సంక్షేమ గురుకుల బాలికల డిగ్రీ కళాశాలలను శనివారం ఏపీ సంక్షేమ గురుకులాల కార్యదర్శి ప్రసన్నవెంకటేశ్ సందర్శించారు. డిగ్రీ కళాశాలల నిర్వహణ ఎలా ఉంది? విద్యార్థినులు ఎంత మంది ఉన్నారు? ప్లేస్‌మెంట్స్ వస్తున్నాయా? ఆర్మీ కళాశాలను ఎలా నడిపిస్తున్నారు? అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. భోజన వసతిపై, ప్రభుత్వ ఫండింగ్ ఎలా ఉంది అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో గురుకుల విద్యాసంస్థల సంయుక్త కార్యదర్శులు శర్మ, సక్రునాయక్, ప్రిన్సిపాళ్లు స్నేహలత, శారద, శ్రీలత, రేణుక పాల్గొన్నారు.



ఏపీ సంక్షేమ శాఖ కార్యదర్శి ప్రసన్నవెంకటేశ్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న విద్యార్థినులు

COMMERCIAL BUILDING FOR SALE

★ THREE FLOOR BUILDING 4000 SQ.FT CONSTRUCTED WITH ALL FACILITIES SITUATTED AT RANISATI COLONY, NEAR GANDHI CHOWK, NEAR MAIN ROAD, ADILABAD, TG, FOR SALE SUITABLE FOR COMMERCIAL USE CELL : 9823841533.

AJZ 247049

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

'సీఎంఆర్'లో నూకల దందా

(ఐదో పేజీ తరువాయి)

ధాన్యం లభిస్తున్నా ప్రధానంగా బీపీటీ రకం, తెలంగాణ సోనను మిల్లింగ్‌కు పంపిస్తున్నారు. అయితే మిల్లర్లు వాటి స్థానంలో ఆంధ్రాలో తక్కువ ధరకు రంగు మారిన వడ్లను కొనుగోలు చేసి కస్టమ్ మిల్లింగ్ రైస్ తయారు చేసి అందులో 30శాతం నూకలు కలిపి ప్రభుత్వానికి అందజేస్తున్నారు. ఆ బియ్యాన్ని మిల్లర్లు, అధికారులు కలిసి గోదాం పాయింట్లకు తరలిస్తున్నారు. గోదాం పాయింట్ల నుంచి హాస్టళ్లు, అంగన్‌వాడీ కేంద్రాలు, రేషన్ షాప్‌లకు తరలిస్తున్నారు. గతంలో మూడు మాసాలకు గాను ఒకేసారి ఇచ్చిన ఉచిత బియ్యంలో ఎక్కువ శాతం నూకలతో కూడి ఉండటం గమనించినట్లు లబ్ధిదారులు సైతం వాపోయారు. దీంతో పాటు వాటితో తయారు చేసిన అన్నం ముద్దలు ముద్దలుగా మెత్తగా అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

రైల్వేస్టేషన్ కూడలిలో ట్రా'ఫికర్'

- ఇష్టానుసారంగా వాహనాల నిలిపివేత
- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు

బషీరాబాద్, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని రైల్వేస్టేషన్ కూడలిలో రోడ్డుపై నిత్యం వాహనాలు అస్తవ్యస్తంగా నిలుపుతున్నారు. ఫలితంగా ఈ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్య వేధిస్తోంది. ఈ రోడ్డులో నిత్యం ప్రైవేటు వహనాలు, లారీలు, ఆర్టీసీ బస్సులు భారీ సంఖ్యలో రాకపోకలు సాగిస్తుంటాయి. ఈ ప్రధాన మార్గం ఇరుకుగా ఉండటం, ప్రైవేటు, ఆర్టీసీ బస్సులు నిలపడంతో నిత్యం ఈ ప్రాంతం రద్దీగా మారుతోంది. ప్రైవేటు వాహనాలు, ఆర్టీసీ బస్సులు నడిరోడ్డుపై ఎక్కడబడితే అక్కడా నిలుపుతుండగా ఇతర వాహనాల రకపోకలకు ఆటంకం కలుగుతోంది. వాహనాలకే కాకుండా ఒక్కోసారి పాదచారులు సైతం ముందుకు నడవలేని పరిస్థితి నెలకొంది. దీనికి తోడు ప్రతీ మంగళవారం వార సంత జరుగుతుండటంతో వాహనాల రాకపోకలకు మరింత ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇప్పటికైనా ట్రాఫిక్ సమస్యలపై దృష్టి సారించి ఈ ప్రాంతంలో నిత్యం వాహనాలు నిలుపకుండా పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు పలువురు కోరుతున్నారు.



బషీరాబాద్ రైల్వేస్టేషన్ కూడలిలో ప్రైవేటు వాహనాలు, రోడ్డుపై ఆర్టీసీ బస్సు

క్రైం కార్నర్

కారును ఢీకొట్టిన లారీ.. టెకీ మృతి


ప్రమాదంలో నుజ్జునుజ్జు అయిన కారు

కీసర రూరల్, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): కారును లారీ ఢీకొట్టిన ప్రమాదంలో ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మృతి చెందాడు. ఈ సంఘటన శనివారం మేడ్చల్ జిల్లా కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ ఆంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం.. కాప్రాలోని ఎల్లారెడ్డిగూడకు చెందిన గౌరవ్(32) తన కారులో శామీర్‌పేట నుంచి కీసర వైపునకు వెళ్తున్నాడు. కాగా, తిమ్మాయిపల్లి గ్రామ శివారులో కీసర నుంచి శామీర్‌పేట వైపునకు ప్రయాణిస్తున్న లారీ, డ్రైవర్ నిర్లక్ష్యంతో ఎదురుగా వస్తున్న కారును బలంగా ఢీకొట్టింది. దీంతో కారు ముందు భాగం నుజ్జునుజ్జు అయింది. కారులో ప్రయాణిస్తున్న గౌరవ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం అతన్ని సమీప ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమించి ఆస్పత్రిలో మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఉరేసుకొని మహిళ ఆత్మహత్య

కీసర, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): ఉరేసుకొని మహిళ ఆత్మహత్య చేసుకున్న ఘటన కీసర పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. సీఐ ఆంజనేయులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. దమ్మాయిగూడ మున్సిపల్ పరిధి అంకిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన నీలం కమలమ్మ(50) కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు పడుతోంది. దీంతో మనస్తాపానికి గురైన ఆమె ఇంట్లో ఎవరూలేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. గమనించిన తన కుమారుడు సంపత్‌కుమార్ వెంటనే పోలీసులకు సమాచారం అందించి ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు ఫిర్యాదు చేస్తున్నట్లు సీఐ ఆంజనేయులు తెలిపారు.

చైన్‌స్నాచింగ్‌కు పాల్పడిన బీటెక్ విద్యార్థి, మరొకరి రిమాండ్


నిందితుల వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబరు 13(ఆంధ్రజ్యోతి): చెడు వ్యసనాలతో పాటు బెట్టింగులకు అలవాటుపడిన ఓ బీటెక్ విద్యార్థి దొంగగా మారాడు. ఈనెల అంకుశాపూర్‌లోని వ్యవసాయక్షేత్రం వద్ద పనిచేస్తున్న మహిళ మెడలో నుంచి ఓ దుండగుడు నాలుగు తులాల బంగారు పుస్తెలతాడును లాక్కెళ్లిన ఘటన తెలిసిందే. కేసు దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితులను 48గంటల్లో పట్టుకున్నారు. సీసీపుటేజీ ఆధారంగా దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితులు బైక్‌పై మరోచోరీకి పాల్పడుతుండగా అరెస్ట్ చేశారు. క్రైం సీఐ శ్రీనివాస్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. జనగామ జిల్లా లింగాల ఘనాపూర్‌కు చెందిన కేవిడి గణేష్(22 సంవత్సరాలు) పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడలో అద్దెకుంటూ దివ్యానగర్‌లోని నల్ల మల్లారెడ్డి ఇంజనీరింగు కళాశాలలో బీటెక్ 4వ సంవత్సరం చదువుతున్నాడు. గణేష్ పార్ట్‌టైంగా రాపిడో నడుపుతుంటాడు. బెట్టింగ్‌లకు, చెడువ్యసనాలకు అలవాటుపడి లోన్‌యాప్ వేధింపులు తట్టుకోలేక త్వరగా డబ్బులు సంపాదించాలనుకున్నాడు. చైన్‌స్నాచింగ్ ఎలాచేయాలో యూట్యూబ్‌లో చూసి ప్రణాళిక సిద్ధం చేసుకున్నాడు. గణేష్ తన చిన్ననాటి స్నేహితుడు జనగామ జిల్లా లింగాల ఘనాపూర్ మండలం నేరుట్లకు చెందిన రాగుల లక్ష్మణ్(22సంవత్సరాలు)తో కలిసి బైక్‌పై వెళ్లి అంకుశాపూర్‌లో వ్యవసాయక్షేత్రం వద్ద పనిచేస్తున్న అర్ర కాంతమ్మ మెడలో నుంచి గణేష్ నాలుగు తులాల బంగారు పుస్తెలతాడును లాక్కొని పరారయ్యారు. అన్నోజిగూడలో స్నేహితుడి ఇంటి వద్ద బైక్ పాడైందని పార్క్‌చేసి జనగామకు వెళ్లారు. అక్కడ ముత్తూట్ ఫైనాన్స్‌లో పుస్తెలతాడును కుదవపెట్టి రూ.2లక్షల 25లు తీసుకున్నారు. మరుసటి రోజు గణేష్ ఐఫోన్ కొనుగోలు చేసి కొంత డబ్బును లక్ష్మణ్‌కు ఇచ్చాడు. నిందితుడు శుక్రవారం ఘట్‌కేసర్ పోలీసుస్టేషన్ పరిధి ఘనాపూర్ సమీపంలోని ఓఆర్ఆర్ సర్వీసురోడ్డు వద్ద మరోచోరీకి యత్నిస్తుండగా పోలీసులు ఇద్దరినీ పట్టుకున్నారు. నిందితులను అదుపులోకి తీసుకొని వారి నుంచి ఐ ఫోన్, బైక్‌ను, ముత్తూట్ ఫైనాన్స్ రశీదులను స్వాధీనం చేసుకున్నారు. వారిని శనివారం మధ్యాహ్నం రిమాండ్‌కు తరలించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు క్రైం సీఐ తెలిపారు. నిందితులను 48గంటల్లో పట్టుకొని కేసు ఛేదించిన సీఐలు బాలస్వామి, శ్రీనివాస్, ఎస్ఐ షేక్ హీనా,సిబ్బందిని మల్కాజ్‌గిరి ఏసీపీ చక్రపాణి అభినందించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

బొంరాస్‌పేట్, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. ఎస్ఐ రమణ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని తోగాపూర్ గ్రామానికి చెందిన బొప్పలి వెంకటేశ్ అక్క కుమారుడి జన్మదిన వేడుకల సందర్భంగా శుక్రవారం రాత్రి స్కూటీపై తోగాపూర్‌కు వస్తున్నాడు. ఈ క్రమంలో మండలంలోని పెద్దచెరువు దగ్గర కల్వర్టు సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ఘటనలో బొప్పలి వెంకటేశ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు, పోలీసులు 108 వాహనంలో కొడంగల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించారు. ప్రస్తుతం వెంకటేశ్ కోమాలో ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనపై సోదరుడు బొప్పలి కృష్ణ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

నత్తే నయం!

(ఐదో పేజీ తరువాయి)

ప్రారంభం కాలేదు. దాదాపు రెండు వేల ఇళ్లను ఇంకా లబ్ధిదారులకు కేటాయించనే లేదు. ఈలెక్కన 2,800కు పైగా ఇళ్ల పనులు ఇంకా ప్రారంభం కావాల్సి ఉంది.

నిబంధనలే నిర్మాణాలకు అడ్డంకి!

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి లబ్ధిదారులు ముగ్గులు పోయకుంటే రద్దు చేయనున్నట్లు ప్రకటించినా లబ్ధిదారులు పట్టించుకోవడం లేదు. దీంతో జిల్లాలో పెద్ద ఎత్తున ఇందిరమ్మ ఇళ్లు రద్దయ్యే అవకాశం ఉంది. మొదటి విడత కింద ఇందిరమ్మ ఇళ్లు మంజూరై ఇంకా పనులు ప్రారంభించని ఇళ్లను గుర్తించాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు అందినట్లు తెలిసింది. ఇందిరమ్మ ఇళ్లు రద్దయితే వాటిని వేరే వారికి కేటాయిస్తారా..? లేక వారి స్థానంలో కొత్తవారిని ఎంపిక చేస్తారా..? అనే దానిపై స్పష్టత లేదు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఇందిరమ్మ ఇళ్లను నిర్మించేందుకు లబ్ధిదారులు పెద్దగా ఆసక్తి చూపడం లేదు. అందుకే ఇళ్లు మంజూరైనా ఇప్పటివరకు చాలా మంది లబ్ధిదారులు ఇంకా ముగ్గు పోసి పనులు ప్రారంభించడం లేదని ప్రచారంలో ఉంది. దీనిపై అధికారులు కూడా ఏమి చేయలేకపోతున్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఇళ్లు నిర్మిస్తేనే లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయి. ఇది అధికారులకు తలనొప్పిగా మారింది. ఇటు లబ్ధిదారులను ఒప్పించలేక, అటు ప్రభుత్వానికి సమాధానం చెప్పలేక లక్ష్యం మేరకు ఇళ్ల నిర్మాణం చేపట్టే విధంగా అధికారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికే మంజూరై పనులు ప్రారంభించని లబ్ధిదారుల ఇళ్లు రద్దయితే మళ్లీ లబ్ధిదారులను ఎంపిక చేయడం అధికారులకు మరో తలనొప్పిగా మారనుంది. దీంతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభించే విధంగా అధికారులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు.

ముస్లింలకు మంత్రివర్గంలో చోటేది?

- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మెతుకు ఆనంద్



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఆనంద్

వికారాబాద్, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ ముస్లింలకు మంత్రివర్గంలో చోటివ్వలేదని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మెతుకు ఆనంద్ అన్నారు. శనివారం పార్టీ కార్యాలయం ఎస్టీ, మైనార్టీ విభాగాల అధ్యక్షుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పేద ఎస్టీ, ముస్లిల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలు అందించేందిందని తెలిపారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనత కేసీఆర్‌దేనని అన్నారు. గిరిజనుల వెనుకబాటు తనం నివారించేందుకు ఎస్టీ రిజర్వేషన్లు పెంచినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు గౌరవం ఇచ్చేది బీఆర్ఎస్ మాత్రమేనన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతీ నాయకుడు సైనికుడిలా పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో పురుషోత్తం రెడ్డి, మహిపాల్ రెడ్డి, పడిగళ్ల అశోక్, శివకుమార్, గయాజ్, చాంద్ పాషా, హైమద్‌పాషా, మల్లికార్జున్, శ్రీనివాస్, మహిపాల్ నాయక్, అనిల్, రామ్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

మితిమీరిన యాజమాన్యం వేధింపులు

పరిగి, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): టీజీఎస్ ఆర్టీసీలో యూనియన్లు లేకపోవడంతో యాజమాన్యం వేధింపులు మితిమీరాయని టీజేఎంయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్ అన్నారు. ఆయన శనివారం విలేకరులతో మాట్లాడుతూ ఆర్టీసీ డిపోలో రాజు అనే డ్రైవర్‌ను కేఎంపీఎల్ తక్కువగా వస్తుందని 15రోజులు ట్రైనింగ్‌కు పంపుతూ 15రోజుల వేతనం లేకుండా ట్రైనింగ్ చేయాలని లెటర్ ఇవ్వడంలో యాజమన్యం ఎలా వ్యవహరిస్తుందో ఆర్టీసీ ఎండీ సజ్జనార్ గుర్తించాలన్నారు. చాలా డిపోల్లో చిన్నచిన్న వాటికి సస్పెండ్ చేయడం, వేధించడం, చట్టవ్యతిరేక డ్యూటీలు చేయించడం సరైంది కాదన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవ తీసుకొని సీఎం రేవంత్‌రెడ్డితో యూనియన్లను అనుమతించి ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని కోరారు.

కేటీఆర్‌ను కలిసిన బీఆర్ఎస్ నాయకులు


కేటీఆర్‌ను కలిసిన సంజీవరెడ్డి, వెంకటేష్‌గౌడ్

ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబరు 13(ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను శనివారం ఘట్‌కేసర్ మాజీ జడ్పీటీసీ మంద సంజీవరెడ్డి, కొర్రెముల మాజీ సర్పంచ్ ఓరుగంటి వెంకటేష్ గౌడ్‌లు నగరంలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. పార్టీ విషయాలపై కేటీఆర్ నాయకులను అడిగి తెలుసుకున్నారు.

నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబరు 13(ఆంధ్రజ్యోతి): నేటి పోటీ ప్రపంచంలో నైపుణ్యాలను పెంపొందించుకోవాలని మెగా, ఓమెగా విద్యాసంస్థల వైస్‌ఛైర్‌పర్సన్ కసిరెడ్డి మాలతిరెడ్డి అన్నారు. ఎదులాబాద్‌లోని మెగా ఇంజనీరింగు కళాశాలలో శనివారం జరిగిన 'అంతర్జాతీయ కాన్ఫరెన్స్ ఆన్ ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్-2025' ముగింపు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. విద్యార్థులు ఇంజనీరింగు మొదటి సంవత్సరం నుంచే పట్టుదలతో చదువాలన్నారు. పేపర్, పోస్టర్ ప్రజెంటేషన్‌లు చేశారు. ఈ కార్యక్రమంలో రాఘవకృష్ణ, రామసుబ్రమణ్యం, సాయి వెంకటకృష్ణ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాన్ని అద్దెభవనంలో నడపడం దారుణం

శామీర్‌పేట, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): 30ఏళ్లుగా శామీర్‌పేట గ్రామంలో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ప్రభుత్వాలు అద్దె భవనంలోనే కొనసాగిస్తుండటం దారుణమని మాజీ ఎంపీపీ పల్లె సీతారాములుగౌడ్ విచారం వ్యక్తం చేశారు. ఆయన శామీర్‌పేటలో శనివారం మీడియాతో మాట్లాడుతూ అద్దెభవనంలో కొనసాగిస్తున్న శామీర్‌పేట సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఖాళీగా ఉన్న ఎంపీడీవో కార్యాలయ భవనానికి తరలించాలని డిమాండ్ చేశారు. అద్దె భవనంలో వాహనాల పార్కింగ్‌లేక ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. రెండేళ్ల కిందట దాతల నుంచి రూ.30లక్షలు విరాళాలు సేకరించి శామీర్‌పేట దర్గా సమీపంలో ఇరుకైన ప్రభుత్వ స్థలంలో ప్రైవేటు వారు అనధికారికంగా రిజిస్ట్రేషన్ కార్యాలయ భవనాన్ని నిర్మింపచేయడం, నిర్మించిన భవనాన్ని రెండేళ్లుగా వృథాగా, నిరుపయోగంగా పెట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈవిషయంలో కలెక్టర్ స్పందించి పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు.

యూరియా సరఫరాలో ప్రభుత్వం విఫలం

బషీరాబాద్, సెప్టెంబరు 13(ఆంధ్రజ్యోతి): రైతులకు యూరియా సరఫరా చేయడంలో ప్రభుత్వం విఫలమైందని బీఆర్ఎస్ పార్టీ బషీరాబాద్ మండలాధ్యక్షుడు ఇందర్‌చెడ్ నర్సిరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు రెండేళ్లు గడుస్తున్నా రైతులకు యూరియా సక్రమంగా ఇవ్వలేని దుస్థితిలో ఉందన్నారు గోదాంల వద్ద క్యూలైన్లలో రైతులు రోజంతా నిలబడినా ఫలితం లేకుండాపోతోందన్నారు. కాంగ్రెస్ ఎన్నికల సమయంలో హామీలను నేరవేర్చకుండా, ఓడిపోతామనే భయంతోనే కాంగ్రెస్ స్థానిక సంస్థల ఎన్నికలకు ముందుకు రావడంలేదన్నారు.

ధారూరులో మిలాద్ ఉన్ నబీ ర్యాలీ


ర్యాలీలో ఎంఐఎం నాయకులు, ముస్లింలు

ధారూరు, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం మిలాద్ ఉన్‌నబీ ర్యాలీ నిర్వహించారు. ఎంఐఎం మండలాధ్యక్షుడు మోహిజ్ ఖురేషి, గ్రామ కమిటీ అధ్యక్షుడు రహీమ్ ఖురేషిలు వేర్వేరుగా ర్యాలీలు తీశారు. అనంతరం హైదరాబాద్‌లోని దారూసలామ్‌లో జరిగే కార్యక్రమానికి ముస్లింలతో కలిసి వీరు వాహనాలలో తరలివెళ్లారు.

ప్రభుత్వ వసతిగృహంలో అన్ని సదుపాయాలు

పరిగి, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులకు ప్రభుత్వం అన్నీ సదుపాయాలు కల్పిస్తున్నట్లు వార్డెన్ శంకర్ తెలిపారు. షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ బాలుర వసతి గృహంలో శనివారం తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ హాస్టళ్లను వినియోగించుకోవాలని సూచించారు.

రాజీమార్గమే రాజమార్గం



మాట్లాడుతున్న న్యాయాధికారి నాగుల శిల్ప

పరిగి, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): చిన్న చిన్న తగాదాలతో కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయం, డబ్బు వృథా చేసుకోకుండా రాజీమార్గమే రాజమార్గంగా కేసులను పరిష్కరించుకోవాలని పరిగి మున్సిఫ్ కోర్టు న్యాయాధికారి నాగుల శిల్ప అన్నారు. తాండూరులో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో 261 కేసులు పరిష్కారమయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాస్, ఏజీపీ బాల ముకుందం, లోక్ అదాలత్ సభ్యులు బ్రహ్మం, ఇబ్రహీంఖాన్ పాల్గొన్నారు.

తాండూరు: తాండూరు న్యాయస్థాన భవన సముదాయంలో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. మండల్ లీగల్ అథారటీ ఛైర్మన్, జూనియర్ సివిల్ జడ్జి శివలీల, అదనపు జడ్జి అంబటి ప్రణయ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అన్వేష్‌సింగ్, లోక్‌అదాలత్ మెంబర్స్ మనోహర్‌రావు, చంద్రశేఖర్, బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పి. శ్రీనివాస్, చంద్రశేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. లోక్ అదాలత్‌లో రెండు సివిల్ కేసులు, 21 క్యాలెండర్ కేసులు, రెండు చెక్ బౌన్స్ కేసులు, 14 నేరం ఒప్పుకున్న కేసులు, 15 ప్రాథమిక విచారణలో గల కేసులు, 16 ఎక్సైజ్ కేసులు పరిష్కరించినట్లు తెలిపారు.

మేడ్చల్‌లో 630 కేసులు పరిష్కారం

మేడ్చల్ టౌన్: మేడ్చల్‌లో శనివారం నిర్వహించిన మెగా లోక్ అదాలత్‌లో 630 కేసులు పరిష్కారమైనట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు హనుమంత్‌రెడ్డి తెలిపారు. 297 క్రిమినల్ కేసులు, రెండు సివిల్, 138 ఎస్ఐ యాక్టుకు సంబంధించి, క్రిమినల్ అడ్మిషన్ 350, సైబర్ క్రైం 85 కేసులు కలిపి మొత్తం 630 కేసులను పరిష్కరించారని తెలిపారు.

ఘనంగా ఆర్.కృష్ణయ్య జన్మదిన వేడుకలు


కృష్ణయ్య జన్మదిన వేడుకల్లో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీఆర్ కృష్ణ, జిల్లా నాయకులు


కృష్ణయ్యకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిసె లక్ష్మణ్

వికారాబాద్, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. జిల్లాకు చెందిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీఆర్ కృష్ణ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో జరిగిన ఈ వేడుకలకు జిల్లా నుంచి పలువురు బీసీ సంక్షేమ సంఘం నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు ఆర్.కృష్ణయ్య చేత కేక్ కట్ చేయించి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిసె లక్ష్మణ్, సంఘం నాయకులు కె.లక్ష్మణ్, అనంతయ్య, మల్లేష్, పాండు, పెంటయ్య, లాలయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.


తాండూరు: అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులకు స్కూల్ బ్యాగు, స్వీట్లు పంపిణీ చేస్తున్న నాయకులు

తాండూరు: ఆర్.కృష్ణయ్య జన్మదినం పురస్కరించుకొని శనివారం బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు తాండూరు నియోజకవర్గ కన్వీనర్ రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని 25వ వార్డులో అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులకు స్కూల్ బ్యాగులు, స్వీట్లు, బిస్కెట్లు పంపిణి చేశారు. మహిళ సంఘం అధ్యక్షురాలు అనిత ఆధ్వర్యంలో కేక్ కట్‌చేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎస్ఐ సాయప్ప, సయ్యద్ సుకూర్, ప్రభాకర్ గౌడ్, బస్వరాజ్, తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఫ్రెషర్స్‌డే


సింధూ బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థినికి నగదు అందజేస్తున్న యజమాన్య ప్రతినిధులు

తాండూరు, సెప్టెంబరు 13(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని చైతన్య జూనియర్ కళాశాల ఫ్రెషర్స్‌డే శనివారం తులసీ గార్డెన్‌లో ఉత్సాహంగా నిర్వహించారు. విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ పేరుమాళ్ల వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమ శిక్షణతో చదువుకొని లక్ష్యాలను సాధించాలన్నారు. ప్రేమ పేరుతో ఎవరూ ఇబ్బందులు పడరాదని, తల్లిదండ్రులను మోసం చేయరాదన్నారు. మంచి ఫలితాలు సాధించి కళాశాలకు, తల్లిదండ్రులకు, అధ్యాపకులకు పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జగ్జీవన్‌రెడ్డి, అధ్యాపక బృందం పాల్గొన్నారు. అదేవిధంగా సింధూ బాలికల జూనియర్ కళాశాలలో శనివారం ఎంపీటీ హాల్‌లో ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల యజమాన్యం ప్రతినిధులు రంగారావు, విజయదేవి ఈ వేడుకను ప్రారంభించారు. విద్యార్థినులు ఆటపాటలు, నృత్యాలు ఆకట్టుకున్నాయి. రాష్ట్ర స్థాయిలో మూడో ర్యాంకు సాధించిన బైపీసీ విద్యార్థిని ఆఫ్రీన్‌కు రూ.10వేలు, రాష్ట్రస్థాయిలో 5వ ర్యాంక్ సాధించిన సీఈసీ విద్యార్థిని సఫూరకు రూ. 7,500 పారితోషికం అందజేశారు. విద్యార్థులు అన్నిరంగాల్లో రాణించాలని కళాశాల డైరెక్టర్ రంగ రావు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సంగీత పాల్గొన్నారు.




తాండూరు చైతన్య జూనియర్ కళాశాల ఫ్రెషర్స్‌డే వేడుకల్లో విద్యార్థినులు

బుయ్యని సరళాశ్రీనివాస్‌రెడ్డి దంపతులకు సత్కారం


సరళారెడ్డి దంపతులను సన్మానించి అభినందనలు తెలుపుతున్న బషీరాబాద్ కాంగ్రెస్ నేతలు

బషీరాబాద్, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లోని ఇంటర్నేషనల్ సెంటర్‌లో కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖమంత్రి కిషన్‌రెడ్డి చేతులమీదుగా ఆర్బీవోఎల్ ఎండీ. బుయ్యని సరళాశ్రీనివాస్‌రెడ్డి బెస్ట్ బిజినెస్ ఎక్సలెంట్ అవార్డు-2025ను అందుకున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో తాండూరులోని నివాసంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షురాలు శాంతి గోపాల్ దంపతులు, బషీరాబాద్ మాజీ సర్పంచ్ ప్రియాంకశ్రావణ్ దంపతులు, కుప్పన్‌కోట్ మాజీ సర్పంచ్ పద్మచందర్‌నాయక్ దంపతులు ఆమెకు శాలువాకప్పి సత్కరిస్తూ అభినందనలు తెలిపారు.

ఘనంగా హిందీ దివస్



హిందీ భాషా విశిష్టతను నాటకరూపంలో ప్రదర్శిస్తున్న విద్యార్థులు

కీసర, సెప్టెంబరు 13(ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్‌లో శనివారం హిందీ దివస్‌ను ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో జరిగిన హిందీ భాషా దినోత్సవంలో భాగంగా 1949 సెప్టెంబర్ 14వ తేదీన భారతదేశ రాజ్యాంగంచే అధికారికంగా గుర్తించబడిన భాషా హిందీ అని ప్రిన్సిపాల్ సంతోష్ విద్యార్థులకు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన నృత్యాలు, పాటలు, నాటకాలైన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి.

ఆర్థిక సాయం

తాండూరు రూరల్, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): కరన్‌కోట్ గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన దంగె లక్ష్మప్ప కుమారుడు చిన్నా మృతిచెందగా తాండూరు కాంగ్రెస్ సీనియర్ నాయకులు, బాలాజీ ఆసుపత్రి అధినేత డాక్టర్ సంపత్‌కుమార్ బీబీఫ్ ఫౌండేషన్ తరపున శనివారం ఆర్థికసాయం చేశారు.

మతోన్మాదాన్ని ప్రతిఘటించిన వ్యక్తి ఏచూరి


ఘట్‌కేసర్‌లో నివాళులర్పిస్తున్న సీఐటీయూ నాయకులు

ఘట్‌కేసర్, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): మనువాదాన్ని ప్రతిఘటించి, సెక్యులర్ శక్తులను ఒక్కటి చేసిన గొప్ప మార్క్సిస్టు మేధావి సీతారాం ఏచూరి అని సీఐటీయూ నాయకులు చింతల యాదయ్య అన్నారు. ఘట్‌కేసర్‌లో శనివారం జరిగిన సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సబిత, పాపయ్య, శ్రీనివాస్. బిక్షపతి, శంకర్, యాకయ్య, స్వాతి, లీలా పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు అందించాలి

దౌల్తాబాద్, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న స్కావెంజర్స్‌కు పెండింగ్ వేతనాలు అందించాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. సంఘం ఆధ్వర్యంలో శనివారం సమావేశం నిర్వహించి సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బుస్స చంద్రయ్య ఆధ్వర్యంలో నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వెంకటప్ప, కార్యదర్శిగా సయ్యద్ అలీ, ఉపాధ్యక్షుడిగా నర్సిములు, సహాయ కార్యదర్శులుగా బుగ్గప్ప, సత్యమ్మ, సభ్యులుగా ఎల్లమ్మ, మహేశ్వరీ, షాహేదాబేగం, భారతమ్మను ఎన్నికయ్యారు.


మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బుస్స చంద్రయ్య

నేడు తాండూరులో పవర్ కట్

తాండూరు, సెప్టెంబరు 13(ఆంధ్రజ్యోతి): ముర్షాద్ దర్గా సమీపంలోని చెనెగేష్‌పూర్ రోడ్డు విస్తరణ పనులను దృష్టిలో ఉంచుకొని ఈ మార్గంలో ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగిస్తున్నందున పట్టణంలో ఆదివారం విద్యుత్ అంతరాయం ఉంటుందని అధికారులు తెలిపారు. ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు ముర్షద్ దర్గా ఏరియా, గాంధీనగర్, విశ్వంభర కాలనీ, చెనెగేష్‌పూర్ రోడ్డు, గొల్లచెరువు ఏరియా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని తెలిపారు.

బీఆర్ఎస్‌లో చేరిక

నవాబుపేట, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, విద్యా మౌలిక వసతుల మాజీ ఛైర్మన్ నాగేందర్ గౌడ్ సమక్షంలో మండలంలోని అక్నాపూర్, గేటువనంపల్లి గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు శనివారం బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి వారు కండువాలతో ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు పట్లోళ్ల భరత్‌రెడ్డి, విజయ్‌కుమార్, దయాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు వేమారెడ్డి, మల్లయ్య, గోపాల్‌యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ బందెయ్యగౌడ్, శాంతికుమార్, పురుషోత్తం, అఫ్సర్‌ఖాన్, నరేందర్‌రెడ్డి, జగన్‌రెడ్డి, శ్రీకాంత్‌గౌడ్, మల్లేశ్, శేఖర్, కుమార్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.